## విలేకరులు కావలెను

**మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell:9247819181, 8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల | శుక్రవారం 5 జులై 2024 | పేజీలు : 4 వేల : రూ.2


## మృతిచెందిన కుటుంబాలను పరామర్శించిన ప్రణవ్..



**జమ్మికుంట, జూలై 04( మన వార్త ప్రతినిధి):** హుజురాబాద్ మండలంలో ఇటీవల మృతి చెందిన పలు కుటుంబాలను కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జి వొడితల ప్రణవ్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట పలువురు నాయకులు కార్యకర్తలు వున్నారు.

## నేత కార్మికులు ఆత్మస్థైర్యం కోల్పోవద్దు



**సిరిసిల్ల జూలై 4, 2024(మన వార్తా ప్రతినిధి కోత్వాల్ సాయి ప్రశాంత్)**నేత కార్మికులు ఆత్మస్థైర్యం కోల్పోవద్దని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. తంగళ్లపల్లి మండలం లోని బద్దేనపల్లి టెక్స్టైల్ పార్కు లో యజమానులతో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ తో కలిసి గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా విప్ టెక్స్టైల్ పార్కులో ప్రస్తుత పరిస్థితి ఏమిటి? ఎన్ని పరిశ్రమల్లో క్లాత్ ఉత్పత్తి అవుతుంది? ఎందరికి ఉపాధి కల్పిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. అనంతరం టెక్స్టైల్ పార్కులోని ఒక పరిశ్రమలో క్లాత్ ఉత్పత్తి విధానాన్ని పరిశీలించారు. అనంతరం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. సిరిసిల్ల లోని నేత కార్మికుల సమస్యలపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు. కార్మికులకు ఉపాధి చేతి నిండా పని కల్పించడమే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నామని వివరించారు. సమావేశంలో చేనేత జౌళి శాఖ ఆర్ డీడీ వెంకట్రావు, ఏడీ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానికి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి



**మన వార్త** :సింగరేణి పరిధిలోని బొగ్గు గనులను సింగరేణికే కేటాయించాలని, ప్రస్తుతం వేలంలో పెట్టిన శ్రావణపల్లి బొగ్గు బ్లాక్‌ను వేలం జాబితా నుంచి తొలగించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ రంగంలో ఉన్న సింగరేణి కాలరీస్ కంపెనీ (ఎస్‌సీసీఎల్)లో తెలంగాణ ప్రభుత్వానికి 51 శాతం, కేంద్ర ప్రభుత్వానికి 41 శాతం వాటాలున్న విషయాన్ని ప్రధాని మోదీ దృష్టికి సీఎం రేవంత్ రెడ్డి తీసుకెళ్లారు. గనులు, ఖనిజాభివృద్ధి నియంత్రణ చట్టంలోని (ఎంఎండీఆర్) సెక్షన్ 11ఏ/17 (ఏ) (2) ప్రకారం వేలం జాబితా నుంచి శ్రావణపల్లి గనిని తొలగించాలని, అదే సెక్షన్ ప్రకారం గోదావరి లోయ బొగ్గు నిల్వల క్షేత్రం పరిధిలోని కోయగూడెం, సత్తుపల్లి బ్లాక్ 3 గనులనూ సింగరేణికే కేటాయించాలని ప్రధాని మోదీని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. రాష్ట్రంలోని విద్యుదుత్పత్తి కేంద్రాల అవసరాలు తీర్చేందుకు ఈ గనుల కేటాయింపు కీలకమైనందున, సింగరేణికే వాటిని కేటాయించాలని ప్రధానికి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.


మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

epaper

చదవడానికా QR కోడ్‌ను స్కాన్ చేయండి

http://manavaartha.net

MANA VAARTHA


## విద్యార్థుల హాజరు సున్న ఉపాధ్యాయులు మాత్రం ఆరుగురులి



**చందుర్తి మండల్, జులై 4 (మన వార్త ప్రతినిధి ముఖేష్):** విద్యావ్యవస్థను బలోపేతం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతుండగా చందుర్తి మండలం కిష్టంపేట గ్రామంలో ఇందుకు విరుద్ధంగా విద్యా వ్యవస్థ కొనసాగుతుంది. కిష్టంపేట జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య జీరో ఉండగా ఆరుగురు ఉపాధ్యాయులు ఇక్కడ పోస్టింగ్ పొందారు, విద్యార్థులు లేకపోవడంతో వంతుల వారీగా ఉపాధ్యాయులు విధులకు హాజరవుతున్నారు, చందుర్తి జెడ్పిటిసి నాగం కుమార్ గురువారం పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు, జడ్పిటిసి ఉదయం తొమ్మిది గంటల 45 నిమిషాలకు పాఠశాలకు చేరుకొనగా తలుపులు తెరుచుకోలేదు, అటెండర్ వచ్చి తలుపులు తెరిచారు, 10 గంటల దాటిన తర్వాత కరీంనగర్ నుండి కారులో ఇద్దరు ఉపాధ్యాయులు పాఠశాలకు వచ్చారు. ప్రధానోపాధ్యాయుడుతోపాటు మరో ముగ్గురు ఉపాధ్యాయులు విధులకు డుమ్మా కొట్టడంతో జెడ్పిటిసి ఆ సహనం వ్యక్తం చేశారు. విద్యార్థులు లేకపోవడంతో ప్రతిరోజు ఉపాధ్యాయులు పాఠశాలలో కాలక్షేపం చేస్తున్నట్లు తనిఖీలో వెల్లడయింది, కొన్ని పాఠశాలలో విద్యార్థుల సంఖ్య ఎక్కువ ఉండగా ఉపాధ్యాయులు లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొన్న పరిస్థితులు ఉన్నాయి, జెడ్పిటిసి ఆకస్మిక తనిఖీతో ఉపాధ్యాయులు ఇరకాటంలో పడ్డారు. కిష్టంపేట పాఠశాలను చూస్తే ఉపాధ్యాయ పనితీరు ఏ విధంగా ఉందో అర్థమవుతుంది.పిల్లలు లేని పాఠశాలకు ఉపాధ్యాయుల ను కేటాయించడంతో లక్షలాది రూపాయల ప్రజా ధనం దుర్వినియోగం అవుతుంది, పిల్లలేని పాఠశాల ఉపాధ్యాయులను ఇతర పాఠశాలకు డిప్యూటేషన్ పై పంపాలని జెడ్పిటిసి జిల్లా విద్యాధికారిని కోరారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి



**పటాన్ చెరువు జులై 4 (మన వార్త ప్రతినిధి డి.రాము ):** అమీన్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ సంఘటన జరిగింది, పోలీసుల కథనం ప్రకారం తేదీ 21-06-2024 నాటి రాత్రి పది ముప్పై గంటల సమయంలోనే గండిగూడెం గ్రామానికి సమీపంలో సర్వీసు రోడ్డుపై గుర్తు తెలియని వ్యక్తికి హొండా సిబి 125 మోటార్ సైకిల్ నెంబర్ %ఝ% 08 జి ఎం 8894 గల బైకును నడుపుతున్న వ్యక్తి అతివేగంగా అజాగ్రత్తగా నడిచి వెళుతున్న గుర్తు తెలియని వ్యక్తిని ఢీ కొట్టి మోటార్ సైకిల్ ను అక్కడే వదిలి పారిపోయినట్లుగా డయల్ 100 సమాచారంతో బ్లూ కోట్స్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదానికి గురైన వ్యక్తిని పటాన్చెరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మెరుగైన చికిత్స కోసం గాంధీ ఆసుపత్రికి తరలించామని గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తేదీ 03-07-2024 నాడు ఉదయం 6 గంటలకు చనిపోయాడని సంఘటన జరిగిన రోజు బ్లూ కోర్ట్ డ్యూటీలో ఉన్న షేక్ యాకూబ్ జానీ అమీన్పూర్ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. ఇదిలా ఉండగా మృతుని వివరాలు తెలియవలసి ఉన్నదని. పరిశోధన అధికారి ఏఎస్ఐ నల్లోల్ల జాన్ కేస్ దర్యాప్తు చేస్తున్నమని తెలియజేసారు.

## పట్టణ అభివృద్ధి కోసం మంత్రిని కలిసిన జమ్మికుంట నాయకులు..



**జమ్మికుంట, జూన్ 04( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట మున్సిపల్ పరిధిలో పలు వార్డులలో అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయాలని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్ బాబు ఆధ్వర్యంలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను జమ్మికుంట నాయకులు కోరగా మంత్రి సానుకూలంగా స్పందించి తప్పకుండా నిధులు మంజూరు అయ్యేలా చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పొనగంటి మల్లయ్య,మున్సిపల్ వైస్ చైర్మన్ దేశిని స్వప్న కోటి,వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తుమ్మేటి సమ్మి రెడ్డి, కౌన్సిలర్లు పొనగంటి మల్లయ్య,బొంగోని వీరన్న,ఎలగందుల సరూప శ్రీహరి, పిట్టల శ్వేతా రమేష్,పొనగంటి సారంగం, పొనగంటి రామ్మూర్తి, బిట్ల కళావతి మోహన్,గుల్లి పులమ్మ మొగిలి, కుతాడి రాజన్న,దేశిని రాధా సదానందం,దిడ్డిరాము రావికంటి రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఖాళీ కడుపుతో నాలుగు వేప ఆకులు తింటే చాలు..



వేపలో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. మానవ శరీరంలోని అనేక ఆరోగ్య సమస్యలకు వేప దివ్యౌషధం. వేప చర్మ వ్యాధులు, జుట్టు సమస్యలు, శరీరం అంతర్గత ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఖాళీ కడుపుతో నాలుగు వేప ఆకులు నమలడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. నేటి ఆధునిక జీవనశైలి కారణంగా భారతదేశంలో మధుమేహ వ్యాధిగ్రస్తుల సంఖ్య వేగంగా పెరుగుతోంది. ఈ సమస్యకు చాలా మంది నిరంతరం మందులు వాడుతూ ఉంటారు. బ్లడ్ షుగర్ లెవెల్స్ ని కంట్రోల్ చేయడానికి వేప మంచి హోం రెమెడీ. ఉదయం పూట ఖాళీ కడుపుతో వేప ఆకులను తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. రక్తాన్ని పూర్తిగా శుద్ధి చేసేంత ఔషధ గుణాలు వేపలో ఉన్నాయి. ఇది రక్తం నుండి విషాన్ని తొలగించడం ద్వారా రక్తాన్ని నిర్విషీకరణ చేస్తుంది. వేప చర్మానికే కాదు పేగుకు కూడా ఎంతో మేలు చేస్తుంది. ఇందులో ఉండే ఔషధ గుణాలు ఎసిడిటీ నుంచి ఉపశమనం పొందేందుకు సహకరిస్తాయి. వేప ఆకులను నీటిలో వేసి మరిగించి ఉదయాన్నే పరగడుపున తాగితే ఎసిడిటీ, కడుపునొప్పి సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది. వేప జీర్ణ ప్రక్రియను మెరుగువరచడంలో సహాయపడుతుంది. ఇది కడుపులో పుండు, మంట, గ్యాస్ మొదలైన సమస్యల నుండి ఉపశమనం పొందుతుంది. ఇది మలబద్ధకం సమస్య నుండి కూడా ఉపశమనం కలిగిస్తుంది. వేప ఆకుల్లో అనేక రకాల విటమిన్లు, ఖనిజాలు, యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇది మన శరీరం రోగనిరోధక శక్తిని పెంచడానికి సహాయపడుతుంది. అంతే కాదు జలుబు, దగ్గు మొదలైన వ్యాధులను నయం చేసేందుకు ఉపయోగిస్తారు. ఖాళీ కడుపుతో వేప ఆకులను తీసుకోవడం మంచిది. ఎందుకంటే ఇది క్యాన్సర్‌ను నివారించడంలో ఎఫెక్టివ్‌గా పనిచేస్తుంది. వేప శరీరం నుండి ఫ్రీ రాడికల్స్‌ను తొలగించడంలో సహాయపడుతుంది.

## రాజన్న సన్నిధిలో మాస శివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు..



**వేములవాడ, జూలై 04 (మన వార్త ప్రతినిధి నందు రావు):** వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి ఆలయంలో స్వామివారికి గురువారం మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించారు. వేద పండితులు మాట్లాడుతూ. రాత్రి శ్రీ రాజరాజేశ్వర ఆలయంలో కానీ భీమేశ్వర ఆలయంలో మహా లింగార్చన పూజలు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు రావడంతో ఆలయంతో పాటు పరిసర ప్రాంతాలు భక్తులతో కిటకిటలాడాయి.రాజన్న సన్నిధిలో మాస శివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు.

## పత్తి పంటను నాశనం చేసిన వ్యక్తులపై పోలీసులకు ఫిర్యాదు



**శంకరపట్నం,జూలై 04(మన వార్త ప్రతినిధి నేరెళ్ల నంతోష్)** శంకరపట్నం మండలం కన్నాపూర్ గ్రామానికి చెందిన ఓ రైతుకు చెందిన పత్తి పంటను నాశనం చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని బాధితుడు అడితం అయిలయ్య పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు.బాధితులు అడితం ఐలయ్య ,అడితం శ్రీనివాస్ లు తెలిపిన వివరాల మేరకు కన్నాపూర్ గ్రామానికి చెందిన వారి తండ్రి అడితం రాజమల్లు వారికి వున్న అర్కండ్ల శివారులో వ్యవసాయ భూమిలో మూడు ఎకరాల పొలంలో పత్తి చేను సాగు చేశారు. బుధవారం రాత్రి అదే గ్రామానికి చెందిన నాయిని మల్లయ్య,నాయిని వెంకటేష్ అనే వ్యక్తులు10 గుంటల మేర పత్తి చేను పీకి నాశనం చేశారని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు బాధ్యులు తెలిపారు.గతంలో కూడా ఆ వ్యక్తులు పలుమార్లు పంట నష్టం చేశారని తెలిపారు. సదరు వ్యక్తులపై విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బాధితులు కోరారు.

## విద్యాసంస్థలన్నీ ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో బంద్..



**వేములవాడ, జూలై 04 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
వేములవాడ నియోజవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుల సంతోష్ సిరిసిల్ల ఎన్ ఎస్ యు ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ధ్యావల దిలీప్ ఆధ్వర్యంలో అఖిలపక్ష విద్యార్థి సంఘాల పిలుపులో భాగంగా వేములవాడ నియోజవర్గంలో ఉన్న విద్యాసంస్థలు అన్ని బంద్ చేయడం జరిగినది నీట్ పరీక్షలు లీకేజ్ పై కేంద్ర ప్రభుత్వం ఇంతవరకు స్పందన లేకపోవడం వల్ల కేంద్ర ప్రభుత్వా వైఖరి కి నిరసనగా విద్యాసంస్థలన్నిటిని బంద్ పిలుపునివ్వడంతో వేములవాడ నియోజకవర్గ పరిధిలో ఉన్న విద్యాసంస్థలన్నిటిని బంద్ చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో వేములవాడ ఎన్ ఎస్ యు ఐ నాయకులు బత్తిని శ్రీహర్ష, ఇన్నారం సాగర్ , అంబాటి చంద్రశేఖర్ యాదవ్,నాగరాజ్ రతీష్ నిఖిల్ రాహుల్ బాచి రాము సాకేత్ తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమురయ్య వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్..



**వేములవాడ, జూలై 04 (మన వార్త ప్రతినిధి నందు రావు):** రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయాల సముదాయంలో నిర్వహించిన దొడ్డి కొమురయ్య వర్ధంతి కార్యక్రమంలో ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ,జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు..

## దొడ్డి కొమరయ్య వర్ధంతి వేడుకలు



**వేములవాడ, జూలై 04 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
వేములవాడ పట్టణ కురుమ సంఘం అధ్యక్షులు గుంటీ కనకయ్య ఆధ్వర్యంలో పట్టణంలోని తెలంగాణ చాక్ లో దొడ్డి కొమరయ్య వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు, దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు, ఈ సందర్భంగా కురుమ సంఘం సభ్యులు మాట్లాడుతూ, ఈ తరం యువత దొడ్డి కొమరయ్యను ఆదర్శంగా తీసుకోని ముందుకు సాగాలని అన్నారు ,అలాగే సిరిసిల్ల వేములవాడ పట్టణ నడిబొడ్డులో ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో,టిఆర్ఎస్ నాయకురాలు మాజీ జడ్పీ చైర్మన్ తూల ఉమా, వైస్ ఎంపీపీ జక్కుల కవిత – తిరుపతి, జెడ్పిటిసి నాగం కుమార్ ,కురుమ సంఘం జిల్లా అధ్యక్షులు ఏనుగుల కనకయ్య, శంకర్, శ్రీను చిమ్మల్ల మల్లేశం కృష్ణ, మహేష్, పరశురాం, బుగయ్య, తిరుపతి , అంజి, మల్లేశం, అనిల్ , దేవరాజు కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో నేటితో ముగిసిన జెడ్పీటీసీ పదవి కాలం..



**వేములవాడ, జూలై 04 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
వేములవాడ అర్బన్ మండలం అనుపురం గ్రామంలో జడ్పిటిసి మ్యాకల రవి నీ గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. గత పది సంవత్సరాలుగా మ్యాకల రవి సర్పంచ్ గా, జడ్పిటిసిగా గ్రామానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. రానున్న రోజుల్లో మరిన్ని పదవులను అలంకరించి గ్రామానికే కాకుండా మండలానికి కూడా సేవలను అందించాలని ఆకాంక్షించారు. మ్యాకల రవి మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు వల్లే నేను ఈ స్థాయిలో ఉన్నాను, నేటితో నా బాధ్యత ముగియలేదు మీ ప్రతి సమస్యలో నేను ముందుంటాను అన్నారు. గ్రామస్థుల సహకారం తోనే మండలానికి సేవ చేసే భాగ్యం కలిగింది, గ్రామస్తులందరికీ పేరుపేరునా హృదయపూర్వక కృజ్ఞతలు తెలిపారు. మీకు సేవ చేసే భాగ్యం మళ్ళీ కలగాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను.

## మండల పరిషత్ ప్రత్యేక అధికారిగా నవిన్ కుమార్..



**జమ్మికుంట, జూలై 04( మన వార్త ప్రతినిధి):**
ఏపీటీసీ,ఎంపిపి,జడ్పీటిసి ల పదవీకాలం ముగుస్తుండటంతో ప్రభుత్వం మండల పరిషత్ కార్యాలయలో ప్రత్యేక అధికారులను నియమించింది.జమ్మికుంట మండల ప్రజా పరిషత్ ప్రత్యేక అధికారి గా బి. నవీన్ కుమార్ గురువారం మండల పరిషత్ కార్యాలయం లో భాద్యతలు స్వీకరించారు. ఎంపిడివో భీమేశ్, ఎంపి ఓ సతీష్, కార్యాలయ సిబ్బంది ప్రత్యేక అధికారికిస్వాగతం పలికారు.అనంతరం పుష్ప గుచ్ఛలు అందించి శాలువాలతో సత్కరించారు.

## బాలసరస్వతి నగర్ లో మల్కాజ్గిరి కార్పొరేటర్ శ్రవణ్ పాదయాత్ర..




**మల్కాజ్గిరి జిల్లా జూలై 4 (మన వార్త ప్రతినిధి:అంతోని)** మల్కాజ్గిరి డివిజన్ బాలసరస్వతి నగర్ లో మల్కాజ్గిరి కార్పొరేటర్ శ్రవణ్ పాదయాత్ర చేపట్టడం జరిగింది.ఈ సందర్భంగా ఇంజనీరింగ్ అధికారులతో కలిసి కొనసాగుతున్న నాలా పనులను పరిశీలించడం జరిగింది.నాలా మధ్యలో ప్రైవేట్ భూమి ఉండటం తో వారికీ పరిహారం ఇప్పించే ప్రయత్నం చేస్తున్నామని కాలనీ వాసులకు తెలియచేయడం జరిగింది.నాలా లో పూడిక తీత వెంటనే చెయ్యాలని అధికారులను ఆదేశించటం జరిగింది.తదితరులు శానిటైజేషన్ సిబ్బంది తో కలిసి చేత్త మీద కాలనీ వాసులతో అవగాహనా కార్యక్రమం చెప్పటం జరిగింది.తదుపరి వాటర్ వర్క్స్ అధికారులతో నూతన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రతిపాదనలు వంపాలని ఆదేశించడం జరిగింది.ప్రజల సహకారం తోనే అభివృధి సాధ్యమని, కాలనీ వాసులు ఇబ్బందులు ఉంటే వెంటనే తనకు చరవాణి ద్వారా సమాచారం అందించాలని కార్పొరేటర్ శ్రవణ్ కోరడం జరిగింది.ఈ కార్యక్రమం లో జి. హెచ్. ఎం సి ఇంజనీరింగ్ అధికారులు మహేష్, దీపక్, రమేష్, సానిటరీ సూపెర్వైసోర్ శ్రీనివాస్, గిరి, బాలమణి, రాములు కాలనీ వాసులు ప్రవీణ్, భాస్కర్, రమేష్, మూర్తి, సన్నీ మరియు స్థానిక మహిళలు పాల్గొన్నారు.చెత్తను తప్పనిసరిగా చెత్త కోసం పెట్టిన ఆటో (ఎస్ఏటి) లలో మాత్రమే ఇవ్వాలని స్థానిక మహిళలను కోరడం జరిగింది.కాలనీ వీధులను శుభ్రంగా ఉంచాలని శానిటైజేషన్ సిబ్బందికి ఆదేశాలు ఇవ్వడం జరిగింది.

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నీ కలిసిన కళాశాల యాజమాన్యాలు..



**వేములవాడ, జూలై 04 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
రాష్ట్ర యాజమాన్య నాయకత్వం పిలుపుమేరకు కళాశాలల యొక్క ఫీజు రియంబర్స్మెంట్ గురించి ప్రభుత్వ విప్ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ని కలిసి ప్రభుత్వం ఇవ్వవలసిన నిధులు విడుదల చేయలేకపోవడం వల్ల జరుగుతున్నటువంటి ఇబ్బందులను గురించి వివరించడం జరిగింది. గత రెండు సంవత్సరాలుగా ప్రభుత్వం నిధులు విడుదల చేయలేకపోవడం వల్ల చాలా నష్టపోతున్నామని కనీసం పెండింగ్ టోకెన్లను విడుదల చేయాలని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లడానికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. దానికి శాసనసభ్యులు స్పందిస్తూ మీ యొక్క ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానని త్వరలోనే టోకెన్లను విడుదల చేపిస్తానని ఈ సందర్భంగా ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాలల రాజన్న జిల్లా అయాచితుల జితేందర్ రావు, ఈసీ మెంబర్స్ గూండా శ్రీకాంత్, భూమేష్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## గజ్వేల్ లో ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ విజయవంతం



**గజ్వేల్ జూలై 04 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**
ఎంబిబిఎస్ చదవటానికి రాసే జాతీయస్థాయి ఎంట్రెన్స్ ఎగ్జామ్ అయినటువంటి నీట్ పేపర్ లీకేజ్ కు నిరసన ఎన్ ఎస్ యు ఐ జాతీయస్థాయిలో బందుకు పిలుపు ఇవ్వడం జరిగింది ఈ బందు సందర్భంగా వారు మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి సర్దార్ ఖాన్. గజ్వేల్ పట్టణంలోని ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలా తరగతుల బహిష్కరించి కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద దహనం చేయడం జరిగింది. నీట్ లీకేజ్ బాధ్యులపై చర్యలు తీసుకోవాలని పార్లమెంటులో రాహుల్ గాంధీ పోరాటం చేస్తుంటే దాన్ని పట్టించుకోకుండా సభను తప్పుదారి పట్టిస్తున్న ఈ మోడీ ప్రభుత్వంపై ప్రజలు తిరగబడాల్సిన సమయం ఆసన్నమైంది విద్యార్థులు ఏకమై మోడీ ప్రభుత్వం చేస్తున్నా విద్యార్థుల వ్యతిరేకత చర్యలపై విద్యార్థుల యువత ఏకమై మోదీ ప్రభుత్వంపై తిరుగుబాటు చేయాల్సిన సమయం ఆసన్నమైందని సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో గజ్వేల్ మండల కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాముల గౌడ్. అగ్గర్ .నర్సాగౌడ్ . సమీర్. సురేష్. తదితరులు పాల్గొన్నారు.

## మండల పరిషత్ ప్రత్యేక అధికారిగా నాగార్జున



**శంకరపట్నం,జూలై 04(మన వార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
ఎంపీటీసీ, జడ్పిటీసీల పదవీకాలం నిన్నటితో ముగిసింది.దీంతో నేటి నుండి స్థానిక సంస్థలు పూర్తిగా ప్రత్యేక అధికారుల చేతుల్లోనే ఉండనున్నాయి.ఈ మేరకు కరీంనగర్ ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న నాగార్జునను శంకరపట్నం మండల ప్రత్యేక అధికారిగా బాధ్యతలు అప్పగిస్తూ గురువారం జిల్లా కలెక్టర్ పమేలసత్పతి ఉత్తర్వులు జారీ చేశారు. మండల పరిషత్ లకు ఎన్నికలు జరిగి ఎంపీటీసీ సభ్యులు ఎన్నికై,ఎంపీపీలు, వైస్ ఎంపీపీలను ఎన్నుకునేదాకా మండలంలో ప్రత్యేక అధికారిగా కొనసాగనున్నట్లు ఈ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. గురువారం ప్రత్యేక అధికారిగా బాధ్యతలు చేపట్టిన నాగార్జునను మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు స్వాగతం పలికారు,అనంతరం శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నల్ల శ్రీవాణి,ఎంపీవో బషీరొద్దిన్, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## టెక్స్టైల్ పార్కులో చేనేత రంగంపై సమీక్ష నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్..



**వేములవాడ, జూలై 04 (మన వార్త ప్రతినిధి నందు రావు):** రాష్ట్ర ప్రభుత్వం నేతన్నలకు అండగా ఉంటాం.కార్మికులకు ఉపాధి కల్పనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతుంది.త్వరలోనే మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో జిల్లాలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుంది.వర్కర్ టూ ఓనర్ పథకం కిందా ఒక వ్యక్తికి 4 ఆధునిక యంత్రాలు కల్పించేలా చొరవ తీసుకుంటాం.అధునాతన పరికరాలతో నేతన్నలకు ఉపాధి కల్పిస్తాం.ఇతర రాష్ట్రాలతో పోటీపడేలా వస్త్ర పరిశ్రమలు తీర్చిదిద్దుతామం.ఎవరైతే ఆధునిక యంత్రాలు తీసుకునేవారు ముందుకు రావాలి.ఆధునిక యంత్రాలు తీసుకునేవారికి పూర్తి స్థాయిలో ట్రైనింగ్ క్లాస్ లు ఇప్పిస్తాం.ప్రత్యక్షంగా, పరోక్షంగా అందరికీ వందల మందికి ఉపాధి లభిస్తుంది.ఆధునిక యంత్రాలకు సబ్సిడీ, బ్యాంక్ రుణాలు ఇచ్చే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తాం.చేనేత రంగాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటాం.టెక్స్టైల్ పార్కులో కామన్ ఫెసిలిటీ సెంటర్ ఏర్పాటు చేయడానికి ఆశావాహులు ముందుకొస్తున్నారు. సిరిసిల్ల టెక్స్ రంగాన్ని ఆధునిక యంత్రాలతో ఏర్పాటుచేసి సిరిసిల్ల వస్త్ర పరిశ్రమను ఆదుకుంటాం.శనివారం రోజున జిల్లా కలెక్టర్ అధ్యక్షతన వర్కర్ టు ఓనర్ పథకంపై హై లెవెల్ మీటింగ్ ఏర్పాటు చేసి అన్ని కార్మిక అనుబంధ సంఘాల అభిప్రాయాలు సేకరించి ముందుకు తీసుకెళ్తతాం.

## మేడ్చల్ జిల్లా వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ విజయవంతం..

**మేడ్చల్ జిల్లా జులై 4 (మన వార్త ప్రతినిధి:అంతోని)**మేడ్చల్ జిల్లా వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ విజయవంతం గా జరిగింది, కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలని నీట్ పరీక్ష అవకతవకలపై సమగ్ర విచారణ జరిపించి నీట్ రీ –ఎక్షమ్ గా నిర్వహించాలని దేశవ్యాప్త బంద్ లో భాగంగానే రాష్ట్ర,జిల్లా వ్యాప్తంగా వివిధ విద్యాసంస్థల బంద్ విజయవంతంగా చేసుకొని ఘట్కేసర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర ఎస్ఎఫ్ఐ. ఎన్ ఎస్ యు ఐ.ఆధ్వర్యంలో ర్యాలీ, ధర్నా నిర్వహించి నరేంద్ర మోడీ ఫోటో తగలబెట్టడం జరిగింది. విద్యాసంస్థల బందే కాదు చలో పార్లమెంట్ ముట్టడి నిర్వహిస్తామని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ సంతోష్,ఎన్ ఎస్ యు ఐ. జిల్లా కార్యదర్శి శివాజీ నాయక్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీట్ పరీక్షలో జరిగిన పేపర్ లీకేజ్ పై, అవకతవకలపై సుప్రీంకోర్టు జడ్జి తో విచారణ జరిపించి,నీట్ పరీక్ష మళ్ళీ నిర్వహించాలని,ఎన్ టి ఏ .రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ,నీట్ విద్యార్థుల పట్ల ఎన్డీఏ ప్రభుత్వ వైఖరినీ నిరసిస్తూ (నీట్) పరీక్షలో పేపర్ లీక్ అవకతవకలు జరిగాయని దేశమంతా ఆందోళనలు జరుగుతున్న నేపథ్యాన్ని మరవక ముందే మొన్న దేశవ్యాప్తంగా నిర్వహించిన యుజీసి- ఎన్ఎటి (యు జి సి -ఎన్ ఈ టి) పరీక్షను రద్దు చేస్తున్నట్లు ప్రకటించడం విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడాడమేనని ఆందోళన వ్యక్తం చేశారు. నీట్ పరీక్ష లో మొత్తం 23 లక్షల 33 వేల 297 మంది, యుజీసి–ఎన్ఎటి పరీక్షలో మొత్తం 11 లక్షల మంది విద్యార్థులు పరీక్ష రాశారని, యుజీసి–ఎన్ఈఎటి రద్దు చేయడం వెనుక నీట్ అవకతవకలను మరిపించడం కోసమేననే అనుమానాలు కలుగుతున్నాయని ఆరోపించారు. నీట్, యుజీసి–ఎన్ఎటి




పరీక్షలో జరిగిన అవకతవకలపై సుప్రీంకోర్టు జడ్జ్ చేత న్యాయ విచారణ జరిపించాలని, పరీక్ష కుంభకోణంకు బాధ్యత వహిస్తూ వెంటనే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్ టి ఏ) చైర్మన్ ప్రదీప్ కుమార్ జోషి రాజీనామా చేయాలని, కేంద్ర పరీక్షల నిర్వహణ బాధ్యత రాష్ట్రాలకు అప్పజెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాల నుంచి ఇప్పటివరకు విద్యార్థి సంఘా నేతల అక్రమ అరెస్టులు, నిర్బంధాలు, యూనివర్సిటీలలో స్వేచ్ఛ వక్రీకరణ ప్రజాస్వామ్యం అణిచివేత చర్యలు ఆపాలి. కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పరీక్షలను రాష్ట్రాలకే నిర్వహించేలా అప్పజెప్పాలి. అదేవిధంగా పాఠశాలలో విద్యార్థులు లేరని పాఠశాల మూసివేత నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు అనిల్, మనోజ్, శ్రీను, శ్రీకాంత్, ప్రసాద్,కార్తీక్,వినోద్ నాయక్ చింటూ,దేవేందర్,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన సేవ సమితి సభ్యులు



**చందుర్తి మండల్, జూలై04 (మన వార్త ప్రతినిధి ముఖేష్):** చందుర్తి మండలం మల్యాల గ్రామంలో స్వామి వివేకానంద 122వ వర్ధంతి కార్యక్రమాన్ని స్వామి వివేకానంద సేవాసమితి సభ్యుల ఆధ్వర్యంలో గ్రామంలోని స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో స్వామి వివేకానంద సేవా సమితి సభ్యులు గ్రామ యువకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామి వివేకానంద జీవించింది 39 సంవత్సరాలైనా తన రచనల ద్వారా వెయ్యేల్ల పాటు చెరగని ముద్ర వేశారు, మానవసేవయే మాధవ సేవ అని తెలిపారు. రామకృష్ణ మిషన్ అనే సంస్థను 1899 లో ప్రారంభించి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. తాను కలలుగన్న నవీన భారతం రూపొందాలంటే ఇనుప కండరాలు, ఉక్కు నరాలు వజ్రతుల్యమైన మేధస్సు కలిగిన యువతీ యువకులు ఒక వంద మంది లభిస్తే చాలునని యువతకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో స్వామి వివేకానంద సేవ సమితి సభ్యులు మరియు గ్రామస్తులు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## నీట్ పరీక్షను తిరిగి నిర్వహించాలి



**శంకరపట్నం,జూలై 04( మన వార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** దేశ వ్యాప్తంగా విద్యారంగాన్ని ఆబాసు పాలు చేస్తున్న మోడీ ప్రభుత్వాన్ని వెంటనే భర్తరఫ్ చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. గురువారం శంకరపట్నం మండల వ్యాప్తంగా ఎన్,ఎస్,యు,ఐ మరియు ఏ,ఐ,ఎస్,ఎఫ్ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ప్రభుత్వ,ప్రైవేటు విద్యాసంస్థల బంద్ విజయవంతంగా జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు కనకం సాగర్,మహమ్మద్ అయాన్ లు మాట్లాడారు. నీట్ పరీక్ష పేపర్ల లీకేజీ వలన నష్టపోయి ఆందోళన చెందుతున్న విద్యార్థులకు పూర్తిస్థాయి భరోసా కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని విద్యార్థి సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా 24 లక్షల మంది రాసిన నీట్ పేపర్ లీకేజీ ఘటనకు కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని,పేపర్ లీకేజీ పై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిచే సమగ్ర విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని పేపర్ లీకేజీ వలన నష్టపోయిన విద్యార్థులకు న్యాయం చేయాలని,నేషనల్ టెస్ట్ ఏజెన్సీ ను రద్దు చేయాలని పేపర్ లీకేజీ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి దేవేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని అన్నారు. పేపర్ లీకేజీ ఘటనపై ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశ ప్రజలకు, విద్యార్థులకు క్షమాపణ చెప్పాలని నీట్ పరీక్ష నిర్వహణ బాధ్యతలను రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి యువజన సంఘాల నాయకులు ఆది అరవింద్, సన్నీ,నాని,అజిత్ తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ నియోజవర్గ పరిధిలో విద్యాసంస్థల బంద్



**వేములవాడ జూలై 04 ( మన వార్తా ప్రతినిధి )** వేములవాడ నియోజవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుల సంతోష్ సిరిసిల్ల ఎన్ ఎస్ యు ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ధ్యావల దిలీప్ ఆధ్వర్యంలో అఖిలపక్ష విద్యార్థి సంఘాల పిలుపులో భాగంగా వేములవాడ నియోజవర్గంలో ఉన్న విద్యాసంస్థలు అన్ని బంద్ చేయడం జరిగినది నీట్ పరీక్షలు లీకేజ్ పై కేంద్ర ప్రభుత్వం ఇంతవరకు స్పందన లేకపోవడం వల్ల కేంద్ర ప్రభుత్వా వైఖరి కి నిరసనగా విద్యాసంస్థలన్నిటిని బంద్ పిలుపునివ్వడంతో వేములవాడ నియోజకవర్గ పరిధిలో ఉన్న విద్యాసంస్థలన్నిటిని బంద్ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో వేములవాడ ఎన్ ఎస్ యు ఐ నాయకులు బత్తిని శ్రీహర్ష, ఇన్నారం సాగర్ , అంబాటి చంద్రశేఖర్ యాదవ్,నాగరాజ్ రతీష్ నిఖిల్ రాహుల్ బాచి రాము సాకేత్ తదితరులు పాల్గొన్నారు.

## గంభీరావుపేట మండల కేంద్రలో బంద్ విజయవంతం



**జూలై 4 ((మన వార్త ప్రతినిధి)** నష్ట పోయిన అభ్యర్థులకు నష్టపరిహారం చెల్లించాలి ప్రవేట్ కార్పొరేట్ పీజులు నియంత్రణ చెయ్యాలి నూతన విద్య విధానం రద్దు చెయ్యాలి మోడీ పాలనలో దేశంలో విద్యారంగం బ్రష్టు పట్టిందని పేపర్ లీకులు స్కామ్ లతో దేశం పరువు తీశారని విద్యార్థి యువజన సంఘాల నాయకుల ఆగ్రహం వ్యక్తం చేశారు మండల కేంద్రంలో %ాఖీ×% జిల్లా సహాయ కార్యదర్శికళ్యాణ్ కుమార్ మాట్లాడుతూ %ఢచీూఖ×% గౌతమ్ మాట్లాడుతూ నీట్ పేపర్ లీక్ అయిందని బీహార్ రాష్ట్ర సీట్ తేల్చిందని లీక్ అయినట్లు నిందితులను అంగీకరించిన తర్వాత కూడా కేంద్ర ప్రభుత్వం విచారణ చేయకుండా తప్పించుకునే ప్రయత్నం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు దేశంలో నూతన విద్యా విధానం పేరుతో విద్యారంగాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పచెప్పే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు తెలంగాణలో కేజీ టు పీజీ విద్యా సంస్థల బంద్ నిర్వహించాము నీట్ లీకేజ్ వలన విద్యార్థుల ర్యాంకులు మారి గందరగోళం ఏర్పడిందన్నారుఇ కార్యక్రమ%శీ%లో... %ాఖీ×. చీూఖ×% నాయకులు. కిరణ్ అరుణ్ రాకేష్. శ్రీకాంత్. గోపాల్. భరత్ అజయి
విద్యార్థులు పాల్గొన్నారు

## ప్రభుత్వ విప్ ను కలసిన ఎఎస్పీ..



**వేములవాడ, జూలై 04 (మన వార్త ప్రతినిధి నందు రావు):** వేములవాడ నూతన ఎఎస్పీ శేషాద్రిని రెడ్డి గురువారం ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు.

## ఎస్పీని కలిసిన బీఎస్పీ వేములవాడ నియోజకవర్గం అధ్యక్షులు గసికంటి అరుణ్




**వేములవాడ జూలై 04 ( మన వార్త ప్రతినిధి )** వేములవాడ నూతనంగా వచ్చిన ఎఎస్పీ శేషాద్రిని రెడ్డి ని గురువారం రోజున బిఎస్పి వేములవాడ నియోజకవర్గ అధ్యక్షుడు గసికంటి అరుణ్ మర్యాద పూర్వకంగా కలిసి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. వీరి వెంట బిఎస్పి తదితర నాయకులు ఉన్నారు.

## ప్రసవ వేదన పడుతున్న ప్రభుత్వ ఆసుపత్రి..




**జమ్మికుంట, జూలై 04( మన వార్త ప్రతినిధి ):** అన్ని హంగులతో జమ్మికుంట పట్టణంలో 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని నిర్మించారు. కానీ అంగట్లో అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని అన్న చందంగా తయారైంది. ప్రసవాలు లేక ఆసుపత్రి ప్రసవ వేదన పడుతుంది. జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల కోసం గతంలో వైద్యురాలిని నియమించారు. కొంతకాలం ప్రసవాలు సజావుగానే జరిగాయి. డిప్యూటేషన్ నిలిపివేయడంతో వున్న వైద్యురాలు వెళ్ళిపోయింది. దీనితో ఆరు నెలలుగా ప్రసవాలు జరగడం లేదు. చుట్టుప్రక్కల ప్రాంతాల నుంచి వచ్చే గర్భిణీ స్త్రీలు నానా ఇబ్బందులూ పడుతున్నారు. దురప్రాంతమైన హుజూరాబాద్ వెళ్ళడానికి అవస్థలు పడుతున్నారు. అవస్థలు పడుతూ దూరప్రాంతానికి వెళ్ళలేక గత్యంతరం లేక ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారు. ఇదే అదునుగా భావించిన ప్రైవేట్ ఆసుపత్రులలో సాధారణ ప్రసవాల కన్నా ఆపరేషన్ ద్వారా అధిక ప్రసవాలు చేస్తున్నారు. కొన్ని సమయాలలో ప్రమాదాలు కూడా సంభవిస్తున్నాయి. ధనార్జనే ధ్యేయంగా ప్రైవేట్ ఆసుపత్రులలో అవసరమున్నా లేకున్నా పలు వైద్య పరీక్షలు చేస్తూ ప్రజల సొమ్ము నిలువునా దోచుకుంటున్నారు. ప్రైవేట్ ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం అందాలి,ఆపరేషన్ (కత్తెర కోతలు) లేకుండా ప్రసవాలు చేయాలని ఉన్నత అధికారులు,నాయకులు ఆదేశాలు జరిచేస్తున్నారు. కానీ ప్రసవాలు చేయడానికి ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్యులు లేరన్న విషయం వైద్య అధికారులకు, నాయకులకు తెలవాదా అని ప్రజలు చర్చించుకుంటున్నారు. పేరుకే పెద్దాసుపత్రి అని పలువురు అభిప్రాయ పడుతున్నారు. గర్భిణీ స్త్రీల ఆవేదనను అవస్థలను అధికారులు పట్టించుకుని జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసూతి వైద్యురాలిని నియమించాలని ప్రజలు కోరుతున్నారు.

## స్వామీ వివేకానందను ఆదర్శంగా తీసుకోవాలి-ఎంపీపీ వైయస్సార్



**హైదరాబాద్ ఇంచార్జి భాస్కర్ చారి, జులై 4, (మన వార్త)** మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండల్ ఔషపూర్ గ్రామంలో స్వామి వివేకానంద వర్ధంతి సందర్భంగా రాష్ట్ర ఎంపీపీల ఫోరం అధ్యక్షులు, ఘట్కేసర్ మండల ఎంపీపీ, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,ఏనుగు సుదర్శన్ రెడ్డి మాజీ సర్పంచ్ కావేరి మచ్చేందర్ రెడ్డి తో కలిసి వివేకానందుడి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 39 ఏళ్ల వయసులోనే వేదాంత, యోగా, తత్వశాస్త్రాల్లో పట్టుసాధించి, భావి భారత పౌరులకు దిశా నిర్దేశం చేసిన మహనీయుడు వివేకానంద స్వామి అని కొనియాడారు. దేశ ఖ్యాతిని ప్రపంచంలో చాటిన వ్యక్తి వివేకానంద అని, ఆయన ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ భాగ స్వాములవ్వాలన్నారు. భారతదేశ ఆణిముత్యం, యువతకు స్ఫూర్తి స్వామి వివేకానంద. ఆయన మాటలు తూటాల కంటే వేగం అని అంతకుమించిన వేగంతో మన ఆలోచనల్ని మార్చివేసి తెలియని ధైర్యాన్ని నింపుతారని ఆ మహనీయుని మాటలు విజయం వైపు తీసుకెళ్తారని మీడియా ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ మాయ నరేష్, మచ్చేందర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, చీమల భాను యాదవ్,సాయిలు, శ్రీనివాస్, మహేందర్ రెడ్డి, కాసుల వెంకటేష్ గౌడ్, గడిల వెంకటేష్ గౌడ్, రాము, లక్ష్మణ్, చిన్న, జంగయ్య, ప్రవీణ్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా ప్రణాళికలు



**– ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్...**

**వేములవాడ, జూలై 04 (మన వార్త ప్రతినిధి నందు రావు):** వేములవాడ పట్టణంలోని మహాలక్ష్మి అమ్మవారి గుడి ఆవరణలో సెస్ ఆధ్వర్యంలో నూతన కరెంట్ స్తంభాలను ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పట్టణంలో విద్యుత్తు సమస్యలు లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రతీ ఏటా నిర్వహించే దసరా పండుగ వేడుకల సందర్భంగా శ్రీ రాజరాజేశ్వర స్వామి, అనంత పద్మనాభ స్వామి పల్లకి సేవ ఊరేగింపులో ప్రజలకు విద్యుత్ అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వర్షాకాలం సమయంలో చెట్లు కరెంట్ స్తంభాలను వ్యాపించి విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని, ప్రతీ ఏటా చెట్లను పెంచడం, నరికివేయడం జరుగుతుందని, అందువల్ల మున్సిపల్, సెస్ అధికారులు సమన్వయంతో ముందస్తు ప్రణాళికలతో చర్యలు చేపట్టాలన్నారు. అలాగే త్వరలో వనోత్సవం కార్యక్రమం ప్రారంభం అవుతుందని, అందువల్ల అధికంగా పెరిగే వృక్షాల మొక్కలను స్తంభాల వద్ద నాటకుండా చూడాలని, మోతాదు స్థాయి వరకు పెరిగే పూల మొక్కలు, పండ్ల మొక్కలు నాటలన్నారు.


## ఉచిత సివిల్స్ కోచింగ్‌కి దరఖాస్తు చేసుకోవాలి...



**-నిరుద్యోగులకు సిద్దెల రవి పిలుపు**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 4 (మన వార్త ప్రతినిధి సిహెచ్ వెంకటేశ్వర్లు)** డిగ్రీ పూర్తిచేసిన నిరుద్యోగ యువత సివిల్ సర్వీసెస్ ఉచిత కోచింగ్ కు జులై 10 లోగా ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకుని తమ కలలను సాకారం చేసుకోవాలని ప్రముఖ సామాజికవేత్త , అంబేద్కర్ జాతీయ ఫెలోషిప్ అవార్డు గ్రహీత సిద్దెల రవి సివిల్స్ అభ్యర్థులకు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, బీసీఈ, సీడబ్ల్యూసీ వర్గాల వారు దరఖాస్తు చేసుకోవచ్చు అని, వీరికీ జులై 21 న హైదరాబాద్ వరంగల్, నిజామాబాద్ కేంద్రాల్లో అర్హత పరీక్ష నిర్వహిస్తారని, ఎంపికైన అభ్యర్థులకు హైదరాబాద్ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లో 10 నెలలు వసతి తో కూడిన ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, కావున ఇంతటి గొప్ప అవకాశాన్ని ఉపయోగించుకుని నిరుద్యోగులు ఉన్నత స్థాయి లక్ష్యాన్ని సాధించి జీవితంలో గొప్ప వారిగా ఎదగాలని సివిల్స్ అభ్యర్థులకు ఓ ప్రకటనలో పిలుపునిచ్చారు.

## దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతి వేడుకలు




గంభీరావుపేట మండల కేంద్రంలో తెలంగాణ రైతాంగ సాధన పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతి ని పురస్కరించుకొని గంభీరావుపేట మండల యాదవ సంఘం ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గంభీరావుపేట మండలం సెస్ డైరెక్టర్ నారాయణ రావు దోసల చంద్రం యాదవ సంఘం నాయకులు గోగు లింగం యాదవ్ పెద్దవేని వెంకట్ యాదవ్ బొంగు మల్లేశం యాదవ్ దోమకొండ కృష్ణ కాంత్ యాదవ్ గుడికాడి శ్రీకాంత్ యాదవ్ తెలీజిరి దేవేందర్ యాదవ్ కోక్కు వెంకట యాదవ్ అగ్గతి రాజు యాదవ్ గొడుగు దేవయ్య యాదవ్ బినవేని శ్రావణ్ యాదవ్ ఎలుక రాజు యాదవ్ గుడికడి మహేష్ యాదవ్ అంబటి దేవరాజు యాదవ్ మామిండ్ల రాజు యాదవ్ కోట భూమయ్య యాదవ్ మరియు ఆనందం సర్ దోసల రాజు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## వైద్య సేవలో ప్రతిమ ఆసుపత్రి ముందంజ..



**జమ్మికుంట, జూలై 04( మన వార్త ప్రతినిధి):** పేద ప్రజలకు వైద్యం అందించడం లో కరీంనగర్ లోని ప్రతిమ మల్టీ ఆసుపత్రి ముందంజలో ఉంది. సేవే సంకల్పంగా నిర్మించిన ఆసుపత్రి ప్రజలకు వైద్య సేవలు అందిస్తుంది. కరీంనగర్ జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన ప్రజలకు అందుబాటులో ఉంటూ ఆసుపత్రి ద్వారా రోగులకు ఉచితంగా బస్ సౌకర్యం కల్పించి పలు వ్యాధులకు సంబంధించిన పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఆపరేషన్లు చేస్తున్నారు.ఇందులో భాగంగా హుజూరాబాద్ నియోజకవర్గ%శీ%కు ప్రతీ గురువారం బస్సు సౌకర్యం ఏర్పాటు చేశారు.ప్రతిమ ఫౌండేషన్ హుజురాబాద్ నియోజక వర్గ కో ఆర్డినేటర్ గాజంగి వీరన్న ఇల్లందకుంట మండలం నుండి 50 మందిని గురువారం వైద్య పరీక్షలకు ప్రతిమ ఆసుపత్రి ఏర్పాటు చేసిన ఉచిత బస్సు లో తీసుకెళ్ళి వారికి సంబంధించిన వైద్య పరీక్షలు దగ్గర ఉ ండి చేయించారు.


## యువత వ్యాపారంలో రాణించాలి



**– మున్సిపల్ చైర్మన్ రాజమౌళి**

**గజ్వేల్ జులై 4(మన వార్త ప్రతినిధి జీ మురళి)** యువత వ్యాపారంలో రాణించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని మున్సిపల్ చైర్మన్ రాజమౌళి అన్నారు. గురువారం గజ్వేల్ ఇందిరా పార్క్ చౌరస్తా వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన సీటీ టీ ప్యాలెస్ పాయింట్ హోటల్ ప్రారంభించిన గజ్వేల్ ప్రజ్ఞపూర్ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి. మాట్లాడుతూ గజ్వేల్ ప్రజ్ఞపూర్ వ్యాపారానికి అనుకూలమైన ప్రాంతం అని యువత స్వయం ఉపాధి మార్గాలను అన్వేషించాలని నూతనంగా ఏర్పాటు చేసిన సీటీ ప్యాలెస్ యాజమాన్యం వినోద్,సురేష్ కు అభినందనలు తెలిపారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో వైస్ చైర్మన్ జక్కి ఉద్దీన్, కౌన్సిలర్ రహీమ్, పట్టణ అధ్యక్షులు నవాజ్ మీరా, నాయకులు నంగునూరి సత్యనారాయణ, గాడిపల్లి బలరాం, ఎల్లం రాజు, సీటీ టీ ప్యాలెస్ బృందం నరేష్, రసియ, బాల, హతిరం, సురేష్ తదితరులు ఉన్నారు.

## ఆర్థిక సహాయం అందించిన శ్రీనివాస్ జోషి



**జహీరాబాద్, జులై 4(మన వార్త ప్రతినిధి):** ఒక ప్రభుత్వ ఉద్యోగి తన 30వ వివాహ వార్షికోత్సవ వేళ మూడు పాఠశాలలకు ఆర్థిక సహాయం అందించారు. జహీరాబాద్ పట్టణానికి చెందిన శ్రీనివాస్ జోషి న్యాల్కల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్నారు. శ్రీనివాస్ జోషి తన భార్య పద్మిని జోషిల 30వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఏలాంటి హంగు ఆర్భాటం లేకుండా, సమాజానికి పనికి వచ్చే విధంగా ఉండాలని మొగుడం పల్లి మండలం ధనాసిరి గ్రామంలోని భారతి శిశుమందిర్ కు సౌండ్ సిస్టంలో భాగంగా ఒక అంప్లిఫయర్, రెండు స్పీకర్లు, రెండు మైకులు, రెండు స్టాండలను అందజేశారు. జహీరాబాద్ పట్టణంలోని గడ్డి బజార్ లో గల శిశు మందిర్ ప్రాథమిక పాఠశాలకు 30వేల రూపాయల నగదు వితరణ చేయగా,తన తండ్రి పని చేసిన ఝురాసంగం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలకు ఆల్మరాను అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ జోషి తో పాటు భార్య పద్మిని జోషి, కుమారులు వెంకటేష్ జోషి, శివాజీ జోషి, కుమార్తె హైందవి జోషి లు పాల్గొన్నారు.

## నీట్ పేపర్ లీకేజ్ ను నిరసిస్తూ విద్యార్థి సంఘాల ఆందోళన



**భద్రాద్రి కొత్తగూడెం , జులై 4 (మన వార్త ప్రతినిధి షాల్గుణ)** కొత్తగూడెం ఎన్.ఎస్.యు.ఐ రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ ఇచ్చిన పిలుపు మేరకు నీట్ పేపర్ లీకేజ్ ను నిరసిస్తూ విద్యాసంస్థల బందు పిలుపులో భాగంగా గురువారం భద్రాద్రి జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కాలేజీలు, డిగ్రీ కాలేజీలు బంద్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా అజ్మీర సురేష్ నాయక్ మాట్లాడుతు ఇకనైనా కేంద్ర ప్రభుత్వం నీట్ ఎగ్జాం రద్దు చేసి మళ్లీ నిర్వహించాలని అదేవిధంగా పేపర్ లీకులకు కారణమైన(ఎన్టిఏ) సంస్థను రద్దు చేసి తక్షణమే విద్యాశాఖ మంత్రిని బర్తరఫ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేకుండా మరోసారి విద్యార్థి లోకాన్ని ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరభద్ర, ఎన్.ఎస్.యు.ఐ నాయకులు నరాల రాజేష్, లావుడియా గౌతమ్, లావుడియా శశివర్ధన్, మోహిన్, షాను, మాలిక్ దీపక్, సద్దాం, తరుణ్, తదితరులు పాల్గొన్నారు...

## బాసర ట్రైపుల్ ఐటీకి ఎంపికైన మోడల్ స్కూల్ విద్యార్థులు




**శంకరపట్నం,జూలై 04(మన వార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** బాసర ట్రిపుల్ ఐటీకి తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థులు ఎంపికైనట్టు శంకరపట్నం మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ చిట్టా జ్యోతి గురువారం తెలిపారు.శంకరపట్నం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ లో పదవ తరగతి చదివిన ఆరుగురు విద్యార్థులు బాసరలోని ట్రిపుల్ ఐటీలో సీట్లు సాధించడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు.తాళ్ల నిఖిల,ముష్కే కావ్య,సుంక సంజన,గట్టు స్పందన,రెడ్డి శ్రీనిధి,కళ్లపల్లి సంతోష్ కుమార్ లు ఎంపికయ్యారు.ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపల్ చిట్టాజ్యోతి,ఉపాధ్యాయులు గ్రామస్తులు అభినందించారు.

## ప్రజా ఆరోగ్యమే లక్ష్యంగా విధుల్లో చేరాం–ఆరోగ్య సమాజానికి కృషి చేస్తాం



**–డాక్టర్ శ్రీధర్ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్**

**జహీరాబాద్, జులై 4 (మన వార్త ప్రతినిధి):** ప్రజా ఆరోగ్యమే లక్ష్యంగా వైద్య వృత్తిలో చేరామని జహీరాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ అన్నారు. ఆసుపత్రిని సందర్శించిన మీడియా ప్రతినిధులతో డాక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే జహీరాబాద్ ఆసుపత్రిలో ఓపి రేటింగ్ మొదటి స్థానంలో ఉందని, నెలలో 16 వేల నుండి 17 వేల వరకు ఓపి తో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో జహీరాబాద్ ఆసుపత్రి ఉందని అన్నారు. ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవల ఫలితమే ఇందుకు కారణమని అన్నారు. కర్ణాటక, మహా రాష్ట్రాల సరిహద్దులు జహీరాబాద్ ప్రాంతం సరిహద్దులు కలిసి ఉండడంతో పాటు, జాతీయ రహదారి 65 పట్టణం మీదుగా ఉండడంతో స్థానికేతర ప్రయాణికులు కూడా ఇక్కడి ఆసుపత్రిలో వైద్య సేవలు పొందుతారని తెలిపారు. ప్రజల ప్రయాణాలు రద్దీగా ఉండడంతో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నా యని, అలాంటి వారికి అత్యవసర సేవలు అందించి, ప్రజల ప్రాణాలు రక్షించడంలో ఇక్కడి వైద్యులు అందుబాటులో ఉ ంటారని అన్నారు. ఇక్కడి ప్రజలకు వచ్చే సామాన్య అనారోగ్యాలను దృష్టిలో పెట్టుకుని అవసరమైన ఔషధాలను ముందుగానే తెప్పించుకుంటామని, అత్యవసర పరిస్థితి లో అందుబాటులో లేని ఔషధాలను, ఏరియా ఆసుపత్రి పరిధి క్లినిక్ ల నుండి తెప్పిస్తామని అన్నారు. కొన్ని తప్పని సందర్భాలలో మాత్రమే ఔషధాలను బయటకు రాస్తామన్నారు. డయాలసిస్ సౌకర్యం ఉరడంతో కిడ్నీ అనారోగ్యులకు వైద్య సేవలు అందిస్తున్నామని, మహిళా వైద్య నిపుణుల సహకారంతో గర్భిణీ స్త్రీలకు సరైన సేవలు అందిస్తున్నామన్నారు. పాము కాటుకు, కుక్క కాటుకు అవసరమైన స్నేక్ బైట్, డాగ్ బైట్ ఔషధాలు అందుబాటులో ఉంచామన్నారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, నాగరాజు పాటిల్, తో పాటు ఫార్మసిస్ట్ జనార్ధన్, సిబ్బంది ఘౌస్ ఉన్నారు.

## అధిక ఉత్పత్తి సాధనకై నూతనఎస్ డి ఎల్ యంత్రాలు



**మంచిర్యాల్ జులై 04 (మన వార్త ప్రతినిధి )** అధిక ఉత్పత్తి సాధించాలనే సంకల్పంతో నూతన ఎస్ డి ఎల్ యంత్రాలను ప్రవేశపెట్టడం జరుగుతుందని కేకే ఐదు గని మేనేజర్ ఎస్.కెఅల్లావుద్దీన్ తెలిపారు. గురువారం ఏరియాలోని కేకే అయిదు గని పై ఒక కోటి 56 లక్షల వ్యయంతో కొనుగోలు చేసిన మూడు నూతన ఎస్ డి ఎల్ యంత్రాల ప్రారంభోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడారు. సింగరేణి వ్యాప్తంగా రోజురోజుకు యాంత్రికరణ పెరుగుతుందని పేర్కొన్నారు. యంత్రాలతో నిర్దేశించిన ఉత్పత్తి కంటే అదనపు ఉత్పత్తిని సాధించడం సులువుగా ఉంటుందని తెలిపారు. ఎస్ డి ఎల్ ఆపరేటర్లు వారికి సంబంధించిన ద్విచక్ర వాహనాలు ప్రతిరోజు ఏ విధంగా వాడుకుంటా రో అదే పద్ధతిలో యంత్రాలను నడపాలని కోరారు. యంత్రాలే కదా అని ఇష్టం వచ్చిన విధంగా ఒక పద్ధతి అంటూ లేకుండా నడిపితే తొందరగానే పాడైపోయే అవకాశాలు అధికంగా ఉంటాయని తెలిపారు. మనం వినియోగించుకునే దిశక్ర వాహనాలను ప్రతిరోజు తూడ్చుకోవడం అదేవిధంగా సర్వీసింగ్ చేసుకోవడం లాంటి చర్యలు చేపడతా మో అదే విధంగా యంత్రాలను చూసుకోవడం మంచిదని తెలిపారు. ఎస్ డి ఎల్ ఆపరేటర్లకు యంత్రాల నిర్వహణకు సంబంధించి పూర్తి అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గని రక్షణ అధికారి రమేష్ అసిస్టెంట్ మేనేజర్ జస్వంత్ గని ఫిట్ ఇంజనీరు నవీన్ కుమార్. శ్రీనివాస్ కంది శ్రీనివాస్. గాండ్ల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి



**–సాయిచరణ్ ఎఎంసి చైర్మన్**

**జహిరాబాద్, జులై 4(మన వార్త ప్రతినిధి):** వ్యవసాయ మార్కెట్ ను ఆదర్శంగా తీర్చిదిద్దడానికి అందరు సహకరించాలని జహీరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ ఎ సాయికిరణ్ పిలుపునిచ్చారు. గురువారం ఎఎంసి చైర్మన్ అద్యక్షతన జరిగిన నూతన పాలక వర్గ సర్వసభ్య సమావేశం జరిగింది. సమావేశంలో సాయికిరణ్ మాట్లాడుతూ ఏ పని చేసినా రైతులకు మార్కెట్ కమిటీ ఉపయోగకరంగా ఉండాలని అన్నారు. భవిష్యత్తులో లో మార్కేట్ కమిటీ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి ఎన్నో పథకాలను అమలు చేస్తుందన్నారు. సమావేశంలో పలు అభివృద్ధి అంశాలను చర్చించి అమోదించారు. ప్రస్తుతం గ్రేన్ మార్కెట్లో స్థలం సరిపోనందున ప్రభుత్వ స్థలం సేకరించి నూతన మార్కెట్ యార్డు నిర్మాణం, గ్రేన్ మార్కెట్ యార్డులో గల పాత గోధాములను తొలగించి షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణంకు చర్యలు, గ్రేన్ మార్కెట్లో గల ఆర్సిసిషెడ్ లో దుకాణాలు నిర్మించుటకు చర్యలు, క్యాటిల్ మార్కెట్ అభివృద్ధి పనులకు తగు చర్యలు, గ్రేన్ మార్కెట్ లో గల కార్యాలయ భవనం మరమ్మత్తులకు చర్యలు చేపాట్టాలని అమోదం తెలిపారు. సమావేశంలో వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి, డైరెక్టర్లు వంశిరాజ్, కండెం సుజాతా, జాఫర్, బోయిని శేఖర్, మార్కెట్ కార్యదర్శి అనిల్, మార్కెట్ కమిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బొగ్గు బావల వేలం పాటలు ఉపసంహరించుకోవాలి



**మంచిర్యాల్ జులై 04 (మన వార్త ప్రతినిధి )** కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకున్నటువంటి బొగ్గు బ్లాగుల వేలంపాటల నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని తెలంగాణలోని బొగ్గు బ్లాకులను సింగరేణి సమాస్తకు కేటాయించాలని కోరుతూ గురువారం మందమర్రి జిఎం కార్యాలయం ఎదుట ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు అంతకుముందు జాతీయ రహదారి మీదుగా జీఎం కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్నాలో పాల్గొన్న వారిని ఉద్దేశించి ఐఎన్టిసి కేంద్ర కమిటీ ఉపాధ్యక్షుడు ఖంపెల్లి సమ్మయ్య ఏరియా ఉపాధ్యక్షుడు దేవి భూమయ్య లో మాట్లాడుతూ సింగరేణిలో 25 గనులు ఉండగా దీనిలో 15 పైగా మరో ఐదు సంవత్సరాలలో మూతబడును ఉన్నాయని దీనితో సింగరేణిలో ఉపాధి అవకాశాలు కనుమరుగా అయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు .ఈ నేపథ్యంలో ఇప్పటికే ప్రజాభిప్రాయ సేకరణ పూర్తయినటువంటి ఖమ్మంలోని సత్తుపల్లి కోయగూడెం తో పాటు మందమర్రిలోని కేకేసి శ్రావణపల్లి బ్లాకులు సింగరేణికి ఎలాంటి ఆంక్షలు లేకుండా కేటాయించడం వల్ల అటు సమస్త మనుగడ ఇటు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు. కార్మిక వర్గ ప్రయోజనాలను దెబ్బతీసేటువంటి చర్యలతో పాటు సమస్త కు నష్టం వాటిల్లే వేలంపాటలను ఎట్టి పరిస్థితుల్లో కూడా కార్మిక వర్గం వారి కుటుంబాలు ఆమోదించయని తెలిపారు. సింగరేణి సమస్త ప్రగతి కోసం ఉపాధి అవకాశాల ఏకైక లక్ష్యసాధన దేంగా తమ యూనియన్ ఎలాంటి త్యాగాల కైనా సిద్ధంగా ఉందని పేర్కొన్నారు తాము చేసే పోరాటాలకు కార్మిక వర్గం కదంతో క్కాలని మోడీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టిసి జిల్లా అధ్యక్షుడు నరేందర్ నాయకులు మిట్ట సూర్యనారాయణ. లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమురయ్య వర్ధంతి వేడుకలు



**చందుర్తి మండల్, జూలై 4 (మన వార్త ప్రతినిధి ముఖేష్):** దొడ్డి కొమరయ్య' వీర మరణం పొంది 78 ఏళ్లు గడిచిన సందర్భంగా జ్ఞాపకాలు నెమరు వేస్తే మండల కేంద్రంలో ఘనంగా వర్ధంతి జరిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో తొలిసారిగా నూతన ప్రజాస్వామిక విప్లవ మార్గంలో సాయుధ పోరాట జెండాను చేబూని దేశానికి వేగుచుక్కగా నిలిచి తెలంగాణ. వీరోచిత రైతాంగ సాయుధ పోరాటంలో అడుగు పెట్టి భూమి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన పోరులో రజాకార్ల ముష్కరుల తుపాకీ తూటాలకు నేలకొరిగిన తొలి అమరుడు 'దొడ్డి కొమరయ్య' వీర మరణం పొంది 78 ఏళ్లు గడిచిన సందర్భంగా జ్ఞాపకాలు నేడు తెలంగాణలో సజీవంగా ఉన్నాయని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో స్థానిక జెడ్పిటిసి నాగం కుమార్, తుల ఉమ, ఫ్యాక్స్ చైర్మన్ తిప్పని శ్రీనివాస్, మాజీ సర్పంచ్ గొట్టే ప్రభాకర్, పులి సత్తయ్య గౌడ్, ఏనుగుల కృష్ణ, బత్తుల కమలాకర్, ఏనుగుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు